# లోక విద్యా ప్రపంచం

పక్షపత్రిక

లోకవిద్యాధరుల గొంతు

సంపుటి-2, సంచిక-1 1 సెప్టెంబర్ - 2014 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2


## ఉపాధి హామీ పథకం గ్రామ సభల ఆధ్వర్యంలో అమలుజరపాలి

గ్రామాల్లోని ప్రజలందరూ కోరుకునేది ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట, తింటానికి తిండి, ఏ చింతాలేని ఆరోగ్యం, తమపిల్లలకు చదవులు, తమచేతికి పని.

ఈనాడు గ్రామీణ ప్రాంతంలోని పిల్లలందరికి చదువు బాధ్యత, చెరువుల నిర్వహణ పూర్తిగా ప్రభుత్వ స్వాధీనంలో గ్రామ సభల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద తీసుకొస్తే మన సమాజం ముఖచిత్రమే మారిపోయే ప్రణాళిక లోకవిద్యా ప్రపంచం సూచిస్తోంది. చెరువుల్లోకి నీరువచ్చే వాగులు, వంకలు, సెలఏళ్ళు, పాటుకాల్వల నిర్వహణ పూర్తిగా గ్రామసభ అధికారంలో ఉంటే చెరువులు నిండే అవకాశం ఉంటుంది. వేసవికాలంలో ప్రతి సంవత్సరం చెరువుగట్లమీద పిచ్చిమొక్కలను పీకేసి, చెరువులో మట్టి పొలాలకు తరలించి అవసరమైన చోట చెరువుకట్టకు రాయివత్తి (రివైట్‌మెంట్) కట్టకు అవసరమైన మట్టితో గుంతలు పూడ్చి, సాంకేతిక నిపుణుల సహాయంతో చెరువు నిర్వహణ గ్రామీణులతోటే ఈ పథకం కింద చేయ్యొచ్చు. అలాగే చెరువులో సాంప్రదాయ చేపలు పెంచి, స్థానిక మత్స్యకారుల ద్వారా వేటాడించి, పాఠశాల, కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో పౌష్టికాహారం సరఫరా చేయ్యొచ్చు. ఈ పథకం ద్వారానే గ్రామీణుల సహాయంతో పాఠశాల, కళాశాల, పంచాయితీ భవనం, వైద్యశాల, పశువుల వైద్యశాల, పాలశీతల కేంద్రం, డ్రైనేజ్‌లు, రోడ్లు, తదితర నిర్మాణాలు నిర్వహణలోను స్థానిక ప్రజలతో పనులు చేయించి ఈ పథకం ద్వారా చెల్లింపులు జరపవచ్చు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉపాహారం, మధ్యాహ్నం భోజనం మొదలైన వాటికోసం స్థానిక డ్వాక్రా మహిళలచే వంట, వార్పు చేయించవచ్చు. బహుళపంటలు సాంప్రదాయ విత్తనాలతో కృత్రిమ ఎరువులు లేని, రసాయన మందులు వాడని పంటలను ఉత్పత్తి చేయించి, విద్యార్థుల స్థానిక అవసరాలకు పొలంలో పనిచేసేవారందరికి ఈ పథకం ద్వారా పనికల్పించి స్థానిక ఆహార అవసరాలు తీర్చుకోవచ్చు. వ్యవసాయానికి యంత్ర సామగ్రి వినియోగం మానేస్తే లేదా స్థానికుల నిర్వహణలో మాత్రమే నడిచే నూతన యంత్రాలను స్థానికంగా తయారుచేసి వినియోగంలోకి తీసుకొస్తే, స్థానికంగా అనేకమంది చదువుకున్నవారికి సాంకేతిక ఉద్యోగాలు లభిస్తాయి. కాలపరీక్షకు నిలబడిన దేశీయ పత్తితో మేలురకం వస్త్రాలను బట్టను ఉత్పత్తి చేసి స్థానిక దర్జీలతో విద్యార్థులందరికి కావలసిన దుస్తులు స్థానికంగా తయారు చేయించటంతో పత్తి రైతులు, చేనేత పనివారు, అద్దకం పనివారు, దర్జీలు, రజకులు ఒకరేమిటి అందరికి స్థానికంగానే పనికల్పించవచ్చు. ఈ పద్ధతిలో ఉత్పత్తి చేసిన మిగులు ఉత్పత్తులను గ్రామ సభ ద్వారా సేకరించి, గిట్టుబాటు ధర చెల్లించి స్థానిక మార్కెట్లలో విక్రయించాలి.

దీనికి తోడు రసాయనాలు, పురుగుమందులు, కృత్రిమ ఎరువులు, మిల్లు బట్టలు, ప్లాస్టిక్ వస్తువులు మొదలగు వాటి ప్రవేశాన్ని గ్రామ సభల ద్వారా నిరోధించటంతో ప్రతి గ్రామం కూడా తమ కాళ్ళమీద నిలబడి స్వయం పోషకత్వం సాధిస్తుంది. దీనికి ప్రభుత్వం చేయవల్సిందల్లా ఈ గ్రామీణ ఉపాధి పథకాన్ని గ్రామ సభ ద్వారా పారా, పలుగు పట్టుకున్న వాళ్ళతోపాటు చేనేత వృత్తివారు, మత్స్యకారులు, రజకులు, దర్జీలు, రైతులు, కుమ్మరులు, వడ్రంగులు, కంసాలులు, స్థానిక సాంకేతిక నిపుణులు, డ్వాక్రా మహిళలు, తాపీమేస్త్రీలు మరియు ఇతరులకు వర్తింపచేయడం ద్వారా గ్రామ స్వరాజ్యానికి దారితీస్తుంది.

- టి. నారాయణరావు

## 18-9-2014న వారణాశి (కాశీ)లో చేనేత కార్మికుల ర్యాలీ

**చేనేత ర్యాలి :** తేది : 18-09-2014, సమయం : సాయంత్రం 3-00 గం॥లకు, స్థలం : పిలికోఠి, నేషనల్ ఇంటర్‌కాలేజి నుంచి టౌన్‌హాలు వరకు

బహిరంగ సభ : తేది : 18-09-2014, సమయం : సాయంత్రం 4-00 గం॥లకు, స్థలం : మహాత్మాగాంధి విగ్రహంవద్ద

**సదస్సు :**చేనేత ఇతర చేతివృత్తులపై లోకవిద్యాజనాందోళన్ ఆధ్వర్యంలో జరుగును.

తేది :19-09-2014, సమయం : ఉ॥ 9-00 గం॥ల నుంచి సా॥ 5-00 గం॥ల వరకు, స్థలం : విద్యాశ్రమం, సారనాథ్

భారతదేశంలో వ్యవసాయం తరువాత ఉపాధి కల్పనలో రెండవ స్థానంలో ఉంది చేనేత. 1991 ఆర్థిక సంస్కరణలతో కునారిల్లుతున్న చేనేత రంగం, మూడవ దశ సంస్కరణలను వేగంగా అమలు చేస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోడిగారు చెబుతున్న ప్రస్తుత తరుణంలో మరింత సంక్షోభంలోకి నెట్టబడింది. భారతదేశానికి నాయకత్వం వహిస్తున్న నరేంద్రమోడిగారు వారణిశి పార్లమెంటరీ నియోజక వర్గానికి ప్రతినిధి. ఉత్తర భారత దేశంలో చేనేత రంగానికి ప్రతీకగా ఉన్న ప్రాంతం కూడా వారణాశియే. చేనేత రంగంలో నైపుణ్యతకు, వివిధ సంస్కృతుల ఆధారంగా వస్త్రాలపై డిజైన్ల రూపకల్పనలోను కుల, మత, భాషాబేధాలు లేకుండా సామరస్య వాతావరణానికి, దేశభక్తికి పేరెన్నిక గన్న చేనేత ప్రాంతం వారణాశి (బెనారస్) ఇప్పటికి చేనేతరంగ సజీవత్వాన్ని కాపాడుతోంది. కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న (ముస్లిం, అన్సారీ, జులాహ కులం) వారు వారణాశి చేనేతలే. కేంద్ర ప్రభుత్వం చేనేతలకు ప్రకటించి అమలుచేస్తున్న రుణమాఫీ కూడా కాశీ చేనేతల పోరాట ఫలితమే. ఎప్పుడు శిల్కు, జరీ ధరలు పెరగడం చాటుతూ పోరాట కార్యాచరణలో ముందు భాగాన నడుస్తున్నది వారణాశి కార్మికులే

పారిశ్రామిక పెట్టుబడి పెరిగి యాంత్రీకరణతో చేతి మగ్గం కార్మికులంతా పడుతున్న ఇబ్బందులను, దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని, నిరుద్యోగాన్ని నిర్మూలిస్తానని అన్నింటికి మించి పేదలు, చేతివృత్తులు, గ్రామీణ పరిశ్రమలపై ఆధారపడ్డ వారి జీవన పరిస్థితులను, ఆర్థిక అభివృద్ధిని పెంపొందించటమే తన ప్రధాన లక్ష్యమని చెబుతున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడి గారి దృష్టికి వారి నియోజకవర్గంలోనే దేశంలోని అన్ని ప్రాంతాల చేనేత కార్మికుల సమస్యలను తెచ్చేందుకు వారణాశిలో "జాతీయ చేనేత కార్మికసమాఖ్య" ర్యాలీ బహిరంగసభను జరపటానికి నిశ్చయించింది.

కావున వివిధ రాష్ట్రాలలోని చేనేత కార్మికులందరు రాష్ట్రాల వారీ చేనేత సమస్యలను చర్చించేందుకు జరుగు సదస్సులోను మరియు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు జరుగు ర్యాలిలోను వేలాదిగా చేనేతలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం.

**- రాష్ట్ర చేనేత జన సమాఖ్య**

**జ్ఞానం లాభాపేక్ష కోసం పరిశ్రమ కారాదు**

## తొలిమాట - అందరికీ ప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా వేతనము కొరకై పోరాటం

అందరికీ న్యాయమైన మరియు ప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా వేతనము రావడము కొరకై క్రింద ఇవ్వబడిన అంశములపై విశ్వాసము దృఢముగా ఉండాలి మరియు స్వశక్తితో పోరాడాలి.

1. లోకవిద్య సంఘము అంతా ఏకమై లోకవిద్య కొరకై జ్ఞానము అను హక్కు కొరకై పోరాటం చెయ్యాలి.
2. లోక జ్ఞానము ఉన్న వారికందరికీ ప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా గౌరవము మరియు విలువ ఇవ్వాలనే పోరాటం అవసరం.

అందువలన ఈ క్రింది ఇవ్వబడిన సూచనల గురించి ఆలోచించి మీ అభిప్రాయాన్ని ప్రజల మధ్య పెట్టండి.

1. లోక జ్ఞానము ఉన్నవారికి, కాలేజి విద్యతో సమానముగా ఉన్నవారితో విలువ మరియు గౌరవము, సరైన అవకాశము లభించినచో, రైతు యొక్క కుమారుడు గ్రామాన్ని వదిలి ఎందుకువెళ్తాడు? చిరువ్యాపారము చేసే కుమారుడు వారిఇల్లు, సమాజమును వదలి ఎందుకు వెళ్తాడు? ఇంట్లో ఆడవాళ్ళు, పరాయి ఇంట్లో కూలిపనికి ఎందుకు వెళతారు? లోక జ్ఞానము యొక్క బలముపై జీవించే అధికారము వాళ్ళ జన్మహక్కు. ఇది అడ్డుకోవడము అన్నిటి కంటే హింస అవుతుంది. ఇది అమ్మఒడిలో నుండి బిడ్డను లాక్కున్నట్లు అవుతుంది.
2. కాని ఈ రోజులలో జరుగుచున్నదేమిటి? లోకవిద్యా బలంతో చాలామంది వారి జీవితమును గడుపుచున్నారు కాని నిశ్చలతలేదు. బీదవారు, బీదరికమును అనుభవిస్తూనే ఉన్నారు. ఎవరైతే వారి లోక జ్ఞానముపై బ్రతుకుచున్నారో వారి పరిస్థితి చాలా హీనంగా ఉన్నది. వీరే నిరాధారులగుచున్నారు మరియు వీరు తయారు చేసిన వస్తువులకు తగిన మూల్యము లభించుటలేదు.
3. లోక జ్ఞానము ఉన్నవారందరూ ఈ సమాజములో బ్రతకాలంటే ప్రతి అడుగులో సంఘర్షణ చేస్తూ ఉండాలి. విద్యుత్, నీరు విత్తనములు, కొన్ని ఉపకరణములు పొందుటకై ప్రభుత్వ నియయాలు ఆటంకము కల్గిస్తున్నాయి. ఇవి మాత్రమే కాకుండా పౌరుల హక్కులన్నింటికి ప్రభుత్వము భంగము కల్గిస్తోంది. వీరుండే నివాసాలు మరియు పర్యావరణముపై ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వారికి జ్ఞానము ఉన్నా లేకున్నా ఒకటే. కొత్త పద్ధతులు, వికాసము, పట్టణీకరణము మరియు వీటి వ్యవస్థలన్నియు వారికున్నటువంటి జ్ఞానంను వారియొక్క జీవితమునుండి వేరుచేసి కొత్త వ్యవస్థను వారికి చూపుతోంది. వైద్యశాల, గ్రామములో ఉన్న రోడ్ల యొక్క శుభ్రత, సాధారణ అవసరాలన్నింటికీ వీరు దూరముగా ఉండవలసి వస్తోంది. ఇట్టి పరిస్థితులలో వారు, వారికున్నటువంటి జ్ఞాన బలముపైననే జీవిస్తున్నారు. భేదభావములు లేకుండా అందరితో కలసిపోవుచున్నారు.
4. లోకవిద్యా సమాజములో నున్న ప్రజలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను బజారులో తగిన మూల్యము (తక్కువ ధర) వచ్చేటట్లు మరియు వారికి అవసరమున్న వస్తువులు ఎక్కువ

రేటుకు కొనేటట్లు జరుగుచున్నది. ప్రభుత్వము ఏ మాత్రము సహాయము చేయడము లేదు. దూది, లోహములు, ప్లాస్టిక్ సామానులు, వీటన్నిటినుండి సామాను తయారుచేసే వ్యాపారస్తులు, మంగలి, బెస్తవారు, సాలెవాళ్ళు, దర్జీ మొదలగువారు, మోటారు మెకానిక్‌లు, ఇళ్ళుకట్టే మేస్త్రీలు, రైలుపట్టాలపై పనిచేసే కూలీలు రకరకాల పనులు చేసే కూలీ వాళ్ళు మరియు స్త్రీలకు న్యాయము జరుగడములేదు. వీరందరు కూడా స్వశక్తి మరియు జ్ఞానము ఉన్నవాళ్ళే. ఇలాంటి సమాజము (స్వాతంత్ర్యదేశంలో 80%) మంది ప్రస్తుత బజారులో మోసపోతున్నారు, మోసపోతూనే ఉన్నారు.

5. దేశములో ఉన్న నాయకులు, బాగా చదువుకున్నవారు అందరినీ కాలేజి విద్య చదవమని సలహాలిస్తారు. చదువుకొని, ఉద్యోగాలు పొందండి, మిమ్మలి గౌరవిస్తారు అని అంటారు. కాని స్వాతంత్ర్యము వచ్చిన 65 సం॥ల తరువాత కూడా, అందరికి నిర్భంధ విద్య అని ఆశచూపుతున్నారు. వీరి చదువుల ప్రస్తుత ఉద్యోగాలకు చాలదని వేలెత్తిచూపుచున్నారు. వీరందరు కూడా ప్రగతి పథంలో నడచి, లోకవిద్యా జ్ఞానము ఉన్నవాళ్ళు విద్యార్జన చేసిన వాళ్లకంటే వీరే మాత్రము తక్కువ కాదు. అందరితో సమానముగా మాకు హక్కులుండాలి అని వీరు పోరాడాలి.

6. అన్నిటికంటే దౌర్భాగ్యం ఏమిటంటే, ఈ దేశము యొక్క నాయకులు, పరిపాలకులు, విద్యార్జన చేసినవాళ్ళు లోకవిద్యా సమాజములో "జ్ఞానము" లేదు అని అభిప్రాయపడతారు. రైతులు, వ్యాపారస్తులు మరియు ఆదివాసులు, సామాన్య స్త్రీలను కష్టపడి పనిచేసేవారు అని మాత్రమే అంటారు. మరియు వీరందరికి తగిన నేర్పు ఉంది. అందువలన కష్టపడి పనిచేసి బ్రతకగలుగుతారు. చదువుకొన్నవారు, వీరందరూ చేయు పనులలో ఒక సిద్ధాంతము, తర్కము మరియు విలువ ఉన్నదని భావించరు. వీరంతా వారియొక్క కార్యజ్ఞానము వలననే కార్యములు చేయగల్గుచున్నారు. జ్ఞానము కేవలము చదువుకున్న వారికి మాత్రమే ఉన్నది అని వారు భావిస్తారు. వీరందరూ కూడ వారికున్న జ్ఞానమునకు వారు పోరాడాల్సిందే లేనిచో రైతులు, వ్యాపారస్తులు, ఆదివాసులు, స్త్రీలు వారియొక్క హక్కులను కోల్పోతారు.

7. లోకవిద్యా సమాజము ముందున్న మార్గమేది? లోకవిద్యా సమాజము వారు వారియొక్క బలహీన పరిస్థితిని ఆపుటకు వారియొక్క జ్ఞానంకున్న విలువకొరకై పోరాడాలి. ఈ విధముగా మొట్టమొదటి షరతు ఏమనగా లోకవిద్యా ప్రజలు వారు స్వయంగా మాకు జ్ఞానమున్నదని గుర్తించి, వారిజ్ఞాన్నానికి ప్రభుత్వోద్యోగులతో సమానముగా వేతనము విలువ మరియు హక్కుల గురించి పోరాడాలి. ఇది కేవలము ఈ సమాజమునకు మాత్రమే కాకుండా ఈ దేశము యొక్క స్వాభిమానము, సమృద్ధి మరియు గౌరవము పెంపొందించటానికి దోహదపడతుందని గుర్తించాలి.

**ఇది ఏ విధముగా జరుగుతుంది**

అందరి క్షేమము మరియు సంపాదన గురించి ఆలోచించే సామాజిక కార్యకర్తలు మరియు ఇతరుల నుండి ఎన్నో ప్రశ్నలు అడగబడతాయి. సుమారు మూడు సంవత్సరముల నుండి లోకవిద్యా ఆందోళన నడుస్తూనే ఉంది. మనకి 2 రకాల మనుష్యులు కలుస్తారు. ఒక రకము మనుష్యులు, లోకవిద్యాజనుల యొక్క మాటలు అసలు పట్టించుకోరు, ప్రతి మాట వాళ్ళకు వ్యతిరేకముగా మాట్లాడతారు మరియు హేళన చేస్తారు. రెండవ రకము మనుష్యులు, అందరికి సమానమైన సంపాదన ఉండాలి అని భావిస్తారు. వారికి ఆసరా ఇస్తారు. కాని వాళ్ళ మనసులో ఒక ప్రశ్న, రెండు రకాలుగా ఉంటుంది.

ఒకటి ప్రతి దినము రోజు కూలి 300 రూ॥లు సంపాదించే వారికి ప్రభుత్వము 1000/- రూపాయిలు ఎందుకిస్తుంది?

రెండవది వీరి గురించి డబ్బులు ఎక్కువగా ఖర్చవుతాయి? అవి ప్రభుత్వము ఎక్కడి నుండి తీసుకొస్తుంది? వీటికి కావలసిన సమాధానాలు మనమే చెప్పాలి.

1. మనము ఈ విధముగా అనడానికి లేదు, కొన్ని ప్రభుత్వములు మొదటి నుండి కూడా ఈ సమస్యను పట్టించుకోలేదు. ప్రభుత్వము యొక్క కొన్ని డిపార్టుమెంటు (విభాగములు) లను; పరిపాలనా విభాగము, విద్య, ఆరోగ్య, పారిశ్రామిక విభాగాలల్లో 6వ వేతన సంఘం 10 సం॥ సర్వీసులకే పూర్తి పెన్షన్ సదుపాయం కల్పించినా 60 సంవత్సరాల దాకా ప్రభుత్వోద్యోగులుగా పనిచెయ్యటానికి కారణం, వీరు బయట ప్రపంచంలో మనదేశంలో ఆ ప్రభుత్వ వేతనాన్ని సంపాదించే అవకాశం లేకపోవుటవే! వ్యవసాయ రంగం, ఏదైనా విభాగాన్నైనా తీసుకోండి ఆవిభాగములో పనిచేసేవారు, ప్రభుత్వోద్యోగులు బయటి బజారులో సంపాదించలేరు. విద్యుత్ మేస్త్రి, వడ్రంగి, కంప్యూటరు టెక్నీషియన్లు మొదలగువారికి ప్రభుత్వము ఇచ్చు వేతనము ఒక్క రోజుకు 1000/- రూ.ల కంటే ఎక్కువ. ఈ పనివారు బయట కేవలము 300/- రూ॥లు మాత్రమే సంపాదిస్తారు. సుమారు అన్నిరకముల పనిచేసేవారికి ఈ విషయం సమానముగా వర్తిస్తుంది. కాని బయటి కూలీల వేతనము, ప్రభుత్వ వేతనంతో సమానముగా ఇవ్వాలని ఆలోచించరేమిటి? 250 సం॥ల నుండి ఈ దేశములలో వచ్చు ప్రభుత్వములన్నియు ఈ భేదాన్ని పాటిస్తున్నాయి. కానీ మనమేమంటున్నామంటే, ప్రభుత్వము ఈ దేశంలో ఉన్న పౌరులందరిని సమాన దృష్టితో చూడాలి. న్యాయము చేయాలి అన్యాయము చెయ్యకూడదు. కష్టపడేవారికి వారి కష్టానికి తగిన వేతనము ఇవ్వాలని అనుకోవాలి. ప్రభుత్వము దృష్టిలో కేవలము ప్రభుత్వ ఉద్యోగులే మనుష్యులా, మిగతావారు చాలా తక్కువగా చూచే ఆలోచన అంతమొందాలి.
2. మనమంతా సహృదయులం. మన కోర్కెలకు వ్యతిరేకత రావడము మనము కోరుకోలేదు. అందుకే మన జీవితము గడపడానికి ప్రభుత్వముపై ఎంత భారము పడుతుందో ఆలోచిస్తాము. అదే ప్రభుత్వము గురించి ఈ విధముగా ఆలోచిస్తాము, పెట్టుబడుదారులకు, వ్యాపారులకు, ఇతర వ్యాపారస్తులకు ఆధారము చూపిస్తారు, డబ్బులు ఇస్తారు, వ్యవస్థ చూపిస్తారు, సంస్థానములు, సౌకర్యములు, అవకాశములు మరియు సురక్షిత మార్గము చూపిస్తారు. ఆ సౌకర్యాలన్నీ వాళ్ళకు కల్గిస్తుంటే మనము మీకంత డబ్బు ఎక్కడి నుండి వస్తోందని మనం అడగడము లేదు. ఇది మనకు మేలు జేయడానికి కాదు. ఇది మనము అర్ధము చేసికోవడము లేదు. అర్ధము చేసుకోకపోవడ మంటే ఏమిటి? ఈ ఆధునిక సమాజము యొక్క వ్యవస్థ ఏవిధముగా నడిచేది అర్ధము చేసుకోలేము. ల్యాపుటాపులు, నిరుద్యోగభృతి, పాఠశాలకు వెళ్ళే బాలికలకు సైకిళ్ళు, వివాహము గురించి మహిళలకు సహాయము, రెండు రూపాయలకు కిలో బియ్యము, గులాబికార్డు, తెల్లకార్డు దారులందరికి తక్కువధరలో ధాన్యము అందజేయుట, ప్రతి ఇంట్లో మూత్రశాలలు, ఆరోగ్యకార్డు, మధ్యాహ్నభోజన పథకము, సర్వశిక్ష అభియాను మొదలగు వసతులన్నియు ప్రభుత్వము కల్పిస్తోంది. కాని ప్రభుత్వము, ఒక విషయము గురించి శ్రద్ధ తీసుకోవడం లేదు, అది ప్రతి కుటుంబములో ఒకరికి తప్పకుండా ఉద్యోగము ఇవ్వాలి. ఈ విధముగా ఉద్యోగాలిస్తే ఏవిధమైన ప్రభుత్వ సహాయం అవసరము లేదు. సమస్య డబ్బుల గురించి కాదు? సమస్య న్యాయము గురించి, రాజనీతి గురించి, సమాన దృష్టి గురించి. దీన్ని ప్రస్తుత పాలకులు కోరుకోవడములేదు. ప్రతి ఇల్లు సౌభాగ్యముగా ఉండే, అభ్యున్నతి పథంపై నడపడానికి మనం ఆలోచించలేదు. ఈ విధమైన మాట మన ముందుకొస్తే మనము ప్రపంచం మొత్తంలో కారణాలు వెతికే వాళ్ళం. డబ్బుల మహాత్యము గురించి, సరియైన ప్రణాళిక చేస్తే ప్రతి కుటుంబానికి కచ్చితంగా ఉద్యోగము మరియు వేతనము తప్పకుండా వస్తుంది.
3. అన్నిటికంటే మహత్తరమైన మాట ఏమంటే లోకవిద్యా సమాజానికి ఈ కోరిక యొక్క పునాది మరియు శక్తిని వారు గుర్తించాలి. మరియు వారికున్నటువంటి విద్య మరియు జ్ఞానములో దృఢమైన విశ్వాసాన్ని పెంచుకోవాలి. వారికున్న జ్ఞానాన్ని స్వయంగా సమాజములో సరియైన గౌరవాన్ని మరియు విలువలను పెంపొందించేటట్లు చేయాలి.

## మలిమాట - అందరి జ్ఞానానికి సమానమైన, కచ్చితమైన సంపాదన ఉండాలి

ఈ న్యాయమైన కోర్కె యొక్క లక్ష్యము, మనం సమ సమాజము తయారుచేయడానికి, ప్రగతి పథములోనికి రావడానికీ, సమాజంలో అందరూ జ్ఞానులు, అందరూ సౌభాగ్యవంతులుగా మరియు సమాజములో అందరికి సమానమైన గౌరవ మర్యాదలు ఉండాలని కోరుకొనుటమే మన లక్ష్యం.

ఈ లక్ష్యాన్ని పొందటానికి ఈ క్రింద ఇవ్వబడిన సూచనలు ఉన్నత స్థానంలో ఉండవలయును.

1. సమాజములో అందరి యొక్క సౌభాగ్యము గురించి ఆలోచించి మరియు కార్యరూపంలో పెట్టాలి.
2. రెండు రకములైన అభిప్రాయాలు పాటించకూడదు.
3. జ్ఞానానికి సంబంధించిన అన్ని సమూహములు మరియు జాతులవారికి సమానమైన హోదా ఇవ్వాలి.
4. సమాజములో ఉన్నటువంటి బీదతనము, అసమానత్వము నశించాలి.
5. జన్మభూమితోపాటు, సరియైన జీవితాన్ని గడపుటకు, విద్యాభ్యాసనచేసినచో ప్రతిష్ట లభిస్తుంది.

   సమాజము వారి విద్య కొరకై న్యాయమైన వాటా కోసం ఏవిధముగా పోరాడుతుంది?

   లోకవిద్యా సమాజము వాళ్ళు వారి న్యాయ వాటా కోసం పోరాడటానికి, ఇది అర్ధము చేసుకోవాలి. ఏమంటే వీరికున్న జ్ఞానం ఏపనిలో వారికి పనికొస్తుందో దాని శక్తి పైనే వారికి పని దొరకాలి మరియు ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానముగా గౌరవము విలువ మరియు సౌకర్యములు లభించాలి. ఇక్కడ మనలోకవిద్యా సమాజములో కొన్ని పెద్ద పెద్ద సమూహాల ఉదాహరణలతో, చూపిస్తూ ఎలాంటి హక్కుకై పోరాడవలెనంటే, ఈ సమస్య రూపుమాపటానికి మరియు నవయువకుల గురించి మాట్లాడాలి వారు సమాజములో అనేక పనులు చేస్తున్నారు.

**1. రైతులు వారి జ్ఞానం యొక్క హక్కుకై పోరాడాలి**

1. రైతు యొక్క జ్ఞానము వ్యవసాయ ప్రొఫెసరు మరియు వ్యవసాయ వైజ్ఞానికుల జ్ఞానము కంటే తక్కువ కాదు. ఒకవేళ వ్యవసాయ ప్రొఫెసరుకు 50,000/- వేల రూపాయల నుండి ఒక లక్షవరకు ప్రతినెల వేతనము ఉంటుందో, అదే మాదిరిగా రైతుకు లోకవిద్యా బలముపైన కచ్చితమైన నియమితమైన మరియు సుమారు అంతే సంపాదన (వేతనము) లభించాలి.
2. ఒక వ్యవసాయ ప్రొఫెసర్నీ మరియు వైజ్ఞానికుణ్ణి మరియు రైతునీ పొలములో పంట పండించమని చెప్పండి. రైతుముందు మిగతా ఇద్దరూ ఓడిపోతారు. ఐతే, వ్యవసాయ ప్రొఫెసర్లనీ, వైజ్ఞానికులనీ అజ్ఞానులని అంటామా? కాదు. ఏ రైతు అయితే వ్యవసాయము చేస్తాడో, అతనికి చదవడము మరియు వ్రాయడమురాదో, అతన్ని అజ్ఞానుడని అంటామా? అతడు ప్రొఫెసరుకంటే తక్కువ వేతనము పొందుతున్నాడు. ఇది ఒప్పుకోవడమెలా? ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్హత ఉన్నవాళ్ళకు లక్షలు, వేలరూపాయలు నెలకు వేతనము ఉంటుంది. ఎవరైతే పంటలు కష్టపడి పండిస్తారో ఆ రైతులకు సంవత్సరమంతా కూడా ఆ వేలు, లక్షలురావు.
3. రైతుకు అతని యొక్క జ్ఞానము సంపాదించుటకొరకై సంవత్సరములకొలది కష్టపడవలసి వస్తుంది. ప్రకృతి వలన, భూమి యొక్క సారము, తేమ, జీవ జంతువులు, ప్రకృతి (ఋతువు) మారడము, విత్తనముల రకాలు, పంటలు పండించుటకు కావలసిన పద్ధతులు, నీటి అవసరము మొదలగు విషయములన్నియు అతనికి పనిద్వారానే నేర్చుకుంటాడు. ఇన్ని విషయములు నేర్చుకోవడానికి ఎన్ని సంవత్సరములు పడుతుందంటే అన్ని సంవత్సరములు కాలేజీలో చదువుకోవడానికి పట్టేకాలం. ప్రతి రైతు యొక్క ఇల్లు మరియు పొలము విద్యాలయమే అవుతుంది. కాని దేశనాయకులు, చదువుకున్న వారు మాత్రము వీరిని కూలీల మాదిరిగానే చూస్తారు. వీరి జ్ఞానాన్ని తెలుసుకోరు. రైతుకు అతడు చేసే ప్రతి పనీ జ్ఞానముతోనే పోరాడాలి మరియు వారి ఇల్లు మరియు పొలాన్ని విశ్వవిద్యాలయముతో సమానముగా చూడమని కోరాలి.
4. రైతులు విత్తనములు, ఋతుమార్పు మరియు ప్రభుత్వ పద్ధతులను అనుసరించి, కొత్తకొత్త పరిశోధనలు జరుపుతూ వ్యవసాయము చేయవలసి ఉంటుంది. ఇవన్నియు అతని భుజస్కంధాలపై వేసుకుంటాడు. నష్టాన్ని అతడే భరించుకోవాలి. కొన్ని ప్రయోగాల ద్వారా వారి జ్ఞానము కొత్త విషయాలను తెలుసుకుంటుంది. అయినా వారియొక్క జ్ఞానాన్ని పురాతనమైనది మరియు పనికిరాదని అంటారు. రైతుకు వారియొక్క జ్ఞానంపై జీవించేటట్లు అన్నిటికంటే నూతన మరియు సమకాలీన మగునట్లు పోరాడాలి.
5. రైతు యొక్క జ్ఞానము ప్రకృతితో ముడిపడి ఉంటుంది. రైతు యొక్క విద్య భూమి మరియు ప్రకృతిని తల్లి హోదాలో చూస్తాడు. తల్లి సేవ వలననే జీవితము వృద్ధిగా ఉంటుంది. రైతు తన

ప్రతి పని చేయుటకు ముందు ఆ పనిని వేగముగా చేయుటకు, దానివలన కలుగు పరిణామాల గురించి బాగా ఆలోచిస్తాడు. ఆలోచించిన తరువాతనే ఆమార్గాన్ని అనుసరిస్తాడు. వాటివలన ప్రకృతి మార్పుల వలన పంట నష్టపోకుండా ఆలోచిస్తాడు. లోకవిద్యననుసరించి, విశ్వవిద్యాలయ విద్యలో ప్రకృతి మరియు మానవ సమాజము రెండింటిపైన అవగాహన చేసుకోవలసిన అవసరముంది. ఈ నియంత్రణ హింసను ప్రేరేపిస్తుంది. విశ్వవిద్యాలయములో చదువుకున్నవారికంటే, లోకవిద్యా జ్ఞానము ఉన్నవారు ప్రకృతి యొక్క నాశనాన్ని అడ్డుకోవడానికి సమర్థులవుతారని ప్రకటించాలి.

6. రైతు యొక్క విద్య సమాజానికి సంబంధించి ఉంటుంది. ఇతడు సమాజములోనే జన్మిస్తాడు, మనుగడ సాగిస్తాడు. కనుక సమాజములో ఉన్న ప్రతి వ్యక్తిని గుర్తించి, అతని సహాయము పొందుతాడు. తద్వారా అతడు కొన్ని హక్కులు కల్గి ఉంటాడు. వారి బలముతో అతని జీవితాన్ని నడిపిస్తాడు. ఇది ప్రజల యొక్క చదువు. రైతు ఏ సంస్థ మరియు రాజ్యానికి బానిస కాడు. అతడు ప్రజల దగ్గర ఉంటాడు, ఐకమత్యముతో ఉంటాడు. ఇతన్ని మనుష్యులచే వేరు చేయలేము. అందువలన లోకవిద్యా బలముపైనా జీవితాన్ని గడుపుట మనుష్యులకున్న జన్మసిద్ధ అధికారము, దీన్ని ఎవరూ లాగుకోలేరు. ప్రపంచీకరకణ, వీధులు, పట్టణీకరణ, జీవిత పద్ధతులు మొదలగు రైతుకు వ్యతిరేకమైనవన్నీ ఎదుర్కోవడమేకాదు, జీవితము యొక్క మౌలిక సతాన్ని అనే జ్యోతిని వెలిగించుటకు మనుష్యులకు ఉన్న ఈ అధికారాల కోసం పోరాటం సాగించాలి. మరియు లోకవిద్యను విశ్వవిద్యాలయ విద్యతో సమానముగా గౌరవించాలి.

7. 1970 మరియు 80 సం॥ నుండి ఈ దేశంలో పెద్ద రైతుల ఆందోళన నడిచింది. లోకవిద్యా జ్ఞాన ప్రతిష్ట యొక్క పునాదివేశారు. ఈ ఆందోళన యొక్క ముఖ్యమైన డిమాండ్ ఏవనగా, పంటకు తగినవెల, విద్యుత్తు మరియు అప్పులు, ఆ ఆందోళన యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఏమనగా, వారియొక్క జ్ఞానము మరియు కష్టమునకు తగిన విలువను బహిరంగంగా అడగడం సందేహములను తీర్చుకోవడము. వీటివలననే లోకవిద్యా జ్ఞానం కొరకై పోరాడటానికి మార్గము లభించినది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా ఆదాయము, రాష్ట్రములోని అన్నిటిపైన సమానమైన హక్కులు, విద్యుత్తు, నీరు, విత్తనములు, శిక్షణ మరియు ఆరోగ్యానికి సంబంధించిన అన్ని కోర్కెలు కోరడమైనది. ఈ రూపములో లోకవిద్యా ఆందోళన, లోకవిద్యా సమాజానికి ముందు మార్గములో నడుస్తుంది.

8. మనదేశములో వ్యవసాయము చేయువారు, మరియు వ్యవసాయముపై ఆధారపడి జీవించే వారి సంఖ్య ఎక్కువగా నున్నది. మంచి అధునాతనమైన వ్యవసాయము చేసే జ్ఞానము ఉన్నవారు వున్నారు. కొంతమంది ధాన్యములను పండిస్తారు కొంతమంది కూరగాయలు, కొంతమంది పండ్లు మరియు పూలు పండిస్తారు. ఇందులో ఎన్నో జాతులవారు, ఎన్నో ధర్మములకు సంబంధించిన వారు, ఆదిమ వాసులు, గిరిజనులు మరియు వ్యాపారస్తులు వీరందరికి వ్యవసాయ జ్ఞానము కలదు. వీరందరూ కూడ ఐక్యమత్యముతో కలసి పోరాడితే బీద, గొప్ప తారతమ్యము. దూరము కాగలదు. అందువలన లోకవిద్యా బలముపైన ఆధారపడి కచ్చితమైన వేతనము, ప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా వేతనము ఇవ్వవలయునని, మరియు రైతు కుటుంబాలను ఆదుకోవలయునని కోరుకోవడం ధర్మ బద్ధమైనది.

ఇవి గ్రామ ప్రజలయొక్క ఆత్మ విశ్వాసానికి మార్గము. ఈ ఆత్మ విశ్వాసాన్నే మొత్తం ప్రపంచములో ఉన్నటువంటి కొత్తకొత్త పద్ధతులు తెలుసుకోవడానికి మార్గము సుగమం చేస్తుంది. గ్రామమలో ఈ రోజు గుర్తించాల్సిన ప్రధాన సమస్య బీదరికం. ఈ రోజుల్లో అందరి మార్గము డబ్బు సంపాదించటం పైననే. ప్రతి కుటుంబములో ఒక ఉద్యోగము ఇచ్చినచో, అద్భుతమైన మార్గములో గ్రామాలను సంపన్నముగా చేయగల్గుతారు. దీనివలన నేరస్తులుగా భ్రష్టులుకాగలటానికి అవకాశము ఉండదు. నిజముగా రకరకాల సామాజిక విభాగముల యొక్క స్వయం శక్తి మరియు ఆత్మ విశ్వాసానికి మార్గము ఏర్పడుతుంది.

### 2. వివిధ వృత్తులవారు వారి జ్ఞానం యొక్క హక్కుకై పోరాడాలి

1. విశ్వ విద్యాలయము లేక కాలేజిలో చదివినటువంటి ఇంజనీర్లు మరియు శాస్త్రవేత్తల యొక్క జ్ఞానముకంటే, లోకవిద్యాజ్ఞానము ఏ మాత్రము తక్కువలేదు. వారియొక్క జ్ఞానముతోనే, మరియు అవసరాల యొక్క బలముపైన రకరకముల వృత్తులవారు, ఇనుపసామానులు, వడ్రంగి పనివారు, రాతిపనివారు, ప్లాస్టిక్, దూది, కాగితము, ధాతువులచే వారి జీవనమునకు అవసరమగు వస్తువులను తయారు చేస్తారు. నవీన యంత్రములు, మోటార్లు, కంప్యూటర్లు, మొబైల్‌ఫోన్లు, కొత్త పద్ధతులు (విద్యుత్తు, నీరు, భవనములు, ఇంటర్‌నెట్) తయారు చేయుటకు, శ్రమ పడతారు. పనిచేసేవారికి కూడా లోకవిద్యా బలము పైన కచ్చితమైన వేతనము లభించాలి. అది ఇంజినీర్లు మరియు శాస్త్రవేత్తలతో సమానముగా ఉండి తీరాలి.

2. మీరు ఏ చిన్న గ్రామమైనా, పెద్ద గ్రామాలకు, పెద్ద పట్టణాలలో ఉన్న బస్తీలకు, వెళ్ళినచో, మీకు రకరకాలైన వస్తువులు తయారు చేసేవాళ్ళు, విభిన్న వస్తువులు తయారుచేసేవారు, రకరకముల సేవ చేసేవారు, చేతిపనుల వారి సమాజములు కనిపిస్తాయి. వీరందరు కూడా తమతమ పనులలో నేర్పరులు, దేశములోని జనసంఖ్యలో పెద్ద భాగము కూడ వీరే. రైతు సమాజమువలె వారి యొక్క జ్ఞానాన్ని సమాజములో అనేక సంవత్సరముల నుండి శిక్షణవలన పొందగల్గుతారు. బట్టలునేసి లేక ఎలక్ట్రిక్ పనిచేసే మేస్త్రి వీరందరికీ తగిన జ్ఞానము ఉంది. వీరికి అందుబాటులో వారి నైపుణ్యమువలన చేసే వస్తువులకు తగిన ఇండ్లు, విద్యాలయములు మరియు ప్రయోగశాలలు ఉన్నాయి. కొత్తకొత్త మార్గములను ఎదుర్కొంటూ వారికున్న జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొంటారు. చాలాసార్లు, పెద్దపెద్ద ఉద్యోగస్తులు, విశ్వవిద్యాలయ ఉద్యోగస్తులు వీళ్ళ సలహాలు తీసుకోవడానికి వస్తారు. కాని వారికి తగిన హోదా ఇవ్వలేరు. ఇటువంటి సమయములో చేతిపనులవారు వారికున్న జ్ఞానాన్ని గుర్తింపుకై పోరాడాలి.

3. నీటిమార్పులు, పర్యావరణ సంకటములు, నీటి సమస్యలు, అడవులను నరికివేయుట ఇవన్నియు 200 సం॥ల నుండే వస్తున్నాయి. ప్రకృతిని నాశనముచేస్తున్నవారంతా పెద్ద ఉద్యోగాలు చేస్తున్నవారే. ఈ సమస్యలన్నింటిని రూపుమాపాలంటే అందులో చేతిపనుల వారియొక్క పాత్ర మొట్టమొదటి స్థానము. చేతిపనులవారికి వారియొక్క జ్ఞానానికి తగిన మూల్యము లభించినచో, జీవితము సఫలము కాగలదు మరియు శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, ముందు వారు సమానస్థాయిలో నిలబడగలరు, అప్పుడు తమ జ్ఞానాన్ని, విలువలని సమాజములో ప్రవేశపెట్టగలగినప్పుడు, అప్పుడే సమాజములో సమానమైన, కొత్త పరిస్థితిని దేశము ముందు పెట్టగల్గుతారు. ఇందులో కొందరు శాస్త్రవేత్తలు, హోమీబాబా, సి.ఎన్.ఆర్. రావు, అబ్దుల్‌కలామ్‌ల కంటే మేలైన శాస్త్రవేత్తలే వస్తారు.

4. చేతిపనుల వారి సమాజములో ఎన్నో జాతులు, ఎన్నో ధర్మాలకు సంబంధించినవారు, ఆదివాసులు మరియు గిరిజనులు కలరు. అందరిని వారి జ్ఞానముపై ఉన్న విశ్వాసాన్ని దృఢంగా ఉంచి, వారి జ్ఞానాన్ని విశ్వవిద్యాలయములో ఉన్నవారి జ్ఞానముతో సమానముగా చూడాలి. అవే న్యాయమైన కోర్కెలపై ఒత్తిడి తేవాలి.

### 3. ఆదివాసీలు వారి జ్ఞానం యొక్క హక్కుకై పోరాడాలి

1. ఆదివాసుల యొక్క సౌభాగ్యము, సక్రియత, సమతుల్యత, అధికారము యొక్క నియంత్రణలను ముందుకు నడిపే వ్యవస్థ, ఆదివాసుల యొక్క సామర్థ్యముపైననే ఆధారపడి ఉన్నది.

2. కొన్ని గిరిజన ప్రాంతాల్లో, నీరు, అడవి, జీవితము మరియు భూమికి సంబంధించిన జ్ఞానము ఆదివాసులలో మాత్రమే ఉంది. ఆదివాసుల యొక్క ఆ జ్ఞానము, చదువున్న వారికంటే ఏమీ తక్కువకాదు. సమాజము మరియు ప్రకృతికి ఎక్కువ అనుకూలంగా ఉంటారు. వారి ఉత్పత్తుల ద్వారా పర్యావరణాన్ని నాశనం చేయకుండా తరతరాలుగా అడవుల్ని వీరు మాత్రమే కాపాడారు.

3. ఉద్యోగాల్లో ఒక చిన్న భాగము ఆదివాసులకు అవకాశము వచ్చింది కాని సుమారు వీరంతా పొలముపని, చేతిపనుల ఆధారముపైననే వారియొక్క జీవితాన్ని గడపుచున్నారు. ఈవిధంగా వారు రైతులు మరియు చేతిపని నిపుణులు సమాజము యొక్క సోదరులని అందరికి తెలుసు, వీరియొక్క జ్ఞానాన్ని ధరణీమాత యొక్క సాన్నిధ్యములోనే వస్తుంది. వీరియొక్క జ్ఞానము మిగతా ప్రతిష్టాత్మకమైన జ్ఞానముతో సమానముగా విలువ మరియు గౌరవము ప్రపంచము యొక్క పునర్ నిర్వచనం అవసరం. వీరి జీవనం అహింసాత్మక మార్గములలో నడుస్తుంది. వారు సమానహక్కులకై పోరాడాలి. మరియు ఆదివాసి సమాజము వారికి లోకవిద్యాబలముపైనా కచ్చితమైన సంపాదన, ప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా వేతనాలు ఉండాలి, వీటికొరకై న్యాయబద్ధమైన కోర్కెలపై ఒత్తిడి తేవాలి.

4. మనదేశములో ఆంగ్లేయులతోఆదివాసులు పోరాటాలు చేశారు. వారియొక్క విద్యాబలముతోనే అన్యాయము నుండి విముక్తి పొందారు. ప్రపంచములో చాలా దేశములలో ఆదివాసులు సమాజములో వారి విద్య యొక్క శక్తి ద్వారానే గుర్తింపు పొందారు. ప్రకృతిని నాశనము చేసేవారు "వికాసవిద్య" పైన ప్రశ్న వేస్తున్నారు. ఈ ప్రక్రియను దృఢముగా చేయవలసిన అవసరం ఉంది.

### 4. చిన్నదుకాణాదారులు వారి జ్ఞాన యొక్క విలువకై పోరాటం

1. రైల్వే గేటు దగ్గర పనిచేసేవారు, తిరుగుబండివారు, ప్లాటుఫారంపై వస్తువులు పెట్టుకొని అమ్మేవారు, తక్కువ పెట్టుబడితో తక్కువ శ్రమ, తక్కువ చోటులో వ్యాపారం మెలకువలు తెలిసిన వీరు ఉన్నతమైన జ్ఞానము కల్గి ఉంటారు.

2. చిల్లర వస్తువులు తయారుచేసిన వారినుంచి సేకరించి స్థానిక వస్తువుల్ని అందరికి అందుబాటులో ఉండేటట్లు చేస్తారు వీరు.

3. ఒకవేళ ప్రభుత్వము వీరిని బెదిరించడము, బీదరికములో పెట్టకుంటే ఈ ప్రజలు వారికున్న జ్ఞానముతో, బలముతో ప్రపంచములోని పెద్దపెద్ద కంపెనీలు, ఎక్కువ వేతనము పొందేవారిని దెబ్బతీయ (మూర్ఛలోపడేయ) గల్గుతారు. ప్రభుత్వము ఉన్నతస్థాయి వాళ్ళ పక్షాన, అన్యాయమైన నీతిని ప్రదర్శిస్తున్నారు. వారియొక్క అధికారము చిల్లర వ్యాపారస్తులపై చూపి వాటిని బహుళజాతికంపెనీ వస్తువులతో ఆక్రమిస్తున్నారు.

4. ఈ రోజు అంగడి 2 రకాలు. ఒకటి కొందరిని ముంచుతుంది, మరియొకటి సాధారణ ప్రజలకు అనుకూలముగా ఉంటుంది. రెండవ బజారు ఎట్లుందనగా, అందులో లోకవిద్యా సమాజమువాళ్ళే కొనటానికి, అమ్మటానికి ఉంటారు. దీన్నే మనము లోకవిద్యా – అంగడి లేదా సంత అని అంటారు.

5. పటిష్టమైన ప్రణాళిక అందుబాటులో రావడములో లోకవిద్యా బజారుకు ముఖ్యమైన స్థానం కలదు. ఎందువలన అనగా ఈ బజారు యొక్క జ్ఞానము వేరుగా ఉంటుంది. వీరియొక్క బలములో ఆ సమాజము యొక్క జీవనం ఆధారపడి ఉన్నది. అందులో రైతులు మరియు చేతిపనులవారి పరిస్థితి అందరితో సమానముగా ఉంటుంది. వీరియొక్క బలము, సంరక్షణ మరియు హోదా వాటిపై ఉంటుంది. దీనిలో అందరి కార్యకర్తల యొక్క కచ్ఛితమైన నెలవేతనము, ప్రభుత్వోద్యోగుల వేతనముతో సమానముగా ఉండాలి.

6. చిన్న చిన్న దుకాణదారులు ప్రతి జాతి మరియు ప్రతిధర్మమునకు చెందిన వారు ఉంటారు. ఇందులో ఒక భాగము కొందరు రైతులు మరియు చేతిపనులవారికి ఉంటుంది. వారియొక్క సాగుబడి మరియు చేతిపనులు లాభము ఉండకపోవటము వలన చాలామంది మహానగరాలలో రైల్వే పట్టాలపై వారి జీవితాన్ని గడుపుచున్నారు.

### 5. మహిళలు వారి జ్ఞానం యొక్క విలువకై పోరాటం

1. లోకవిద్యా సమాజములో ఉన్న అన్ని వర్గాల్లో స్త్రీలు అద్వితీయమైన మహిళలు.

2. కుటుంబ బాధ్యతలతో పాటు తినే పదార్థములు, బట్టలను తయారుచేయుట మొదలగు అన్నిటికి సంబంధించిన జ్ఞానము మరియు నేర్పరితనము అందరి స్త్రీలలో ఉంటుంది. తినే పదార్థములు మరియు వస్త్రముల తయారీ క్షేత్రములో స్త్రీలకు తగినట్లుగా ఉంటుంది. మరియు ఈ వస్తువుల తయారీలో స్త్రీలకు కచ్ఛితమైన వేతనము, ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానముగా లభించాలి.

### 6. లోకవిద్య సమాజంలోని వివిధ వర్గాల ప్రజల జ్ఞానంయొక్క విలువకై పోరాటం

పైన వివరించిన ప్రకారము సమాజములో రకరకముల కళాకారులు, వారిలో గొప్ప తెలివిగలవారు ఉంటారు. వీరికి కూడా ప్రభుత్వోద్యోగులతో సమాన వేతనం ఇవ్వాలని కోరటం మన న్యాయమైన హక్కని గుర్తెరగాలి.

**– చిత్రాసహస్రబుద్దే, లోకవిద్యజనాందోళన, వారణాసి**

**అనువాదం : యం. సత్యమ్మ, విశ్రాంత ఉపాధ్యాయురాలు**

**అన్ని రకాల విద్యలు, వృత్తులు సమానమే**

**జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.**

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. - 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. Telangana-500 060.

# کیسے ہوگی دیش کی عوام خس حال - ۲

پکّی اور سرکاری نوکر کے برابر کی آمدنی کا دو پیش کریں. ایسا کرنے کے لیے دو نکتوں پے مضبوط بھروسہ رکھنا ہوگا اور ایک ساتھ ملکر لنھے سرکار کے سامنے رکھنا ہوگا .

۱ – لوکودیا سماج ملکر لوکودیا کے لیے گیاں کا داوا پیش کریں ، اور

لوکودیا کے لیے سرکاری نوکر کے برابر کا ماں اور کیمت کا داوا پیش کریں .

ایسا ممکن ہو ، اسکے لیے نیچے لکھی گئے نکہتوں پے سوچنا ہوگا .

.. اگر لوکودیا کو کالز کی ودیا کے برابر عزت اور سہولیات مللنے لگے تو کسان کا بیٹا کیوں گاؤں اور کھیت چھوڑ کر جاےگا ؟ کاریگر کا بیٹا کیوں اپنا گھر، سماج اور کام چھوڑکر مزدوری کے لئے گھر گھر اور شہر شہر فیریگا ؟ کیوں گھر کی عورتیں دوسروں کے گھروں میں ہے-عزت کام کرنے جاینگی ؟ لوکودیا کے بل پر جینے کا حق تو انسان کو جنموں سے ہے، اس حق کو چھیننا سبسے بڑا پاپ ہے . یہ تو ما کی گودھ سے بچھے کو چھیننے جیسا ہے .

.. لیکن آج یہی ہو رہا ہے . لوکودیا کے بل پر اس دیش کی ۷۵ فیصد آبادی اپنی جیویکا کا بندوبست کرتے ہیں ، لیکن آمدنی یقینی نہ ہونے کارن، گریبی اور گیر برابری کے شکار بنے رہتے ہیں. آج وہ لوگ ہی بدحال ہیں جو لوکودیا کے بل پر اپنی زندگی چلاتے ہیں. انہیں ہی گھر سے بیغر ہونا پڑتا ہے اور انہی کی پیداوار اور کاریگری کو بازار میں سہی دام نہیں ملتے .

.. عزت سے جینے کے لیے لوکودیا سماج کے لوگوں کو ہر کدم پر مزاحمت کرنی پڑتی ہے. بجلی، پانی ، دھنراشی ، اور کچے مال جیسے وسیلہ حاصل کرنے کے لیے بازار ، نظام ، اور سرکاری انتظام انکے سامنے رکاوٹ بنکر کھڈی ہوتی روھتی ہیں. یہی نہیں ، انکے ناگرک حقوں کو درکنار کرتے ہوئے انہیں انکے رہنے اور کام کرنے کی جگہوں ، سماجوں ، وسیلہ، سے اچانک کبھی بھی بیدخل کر دیا جاتا ہے .اس ترہ سے انہیں انکے گیاں سے بھی بیدخل ہونا پڑتا ہے. وکاس ، شہریکراً اورانکا نظام انہیں لنکے گیاں ادھاریت جیون سے الگ کر نیی ویوسٹھاؤں کے ماتحت کرتی جا رہی ہے . علم ، الاز ،گاؤں بستیوں کی سڈک و سفآیی عادی جیسی عام سودھائیں انکے نصیب میں نہیں ہوتی . ایسے مشکل حلاتوں میں بھی لوکودیا سماج اپنے گیاں کے بھل پر ہی زندہ ہے ، البتہ گیر برابری اور سوتیلے ویوھار کا شکار ہے .

.. لوک ودھیا سماج کے لوگوں کی اس بدحالی کے لیے سرکاروں کے وہ طور تریکے جمیدار ہیں جو انہیں لنکی پیداوار اور بنائی گیی چیزوں کو بزار میں سستا بیچنے اور اپنی ضرورت کا سامان مہنگا خریدنے کے لیے مزبور کرتے ہیں . انمیں کسان ہیں ، آدیواسی ہیں، کپاس ،مٹی، لکڑی، داتو ، کانچ ، پلاسٹک عادی سے ترہ ترہ کا سامان بنانے والے کاریگر ہیں ، ہر ترہ کی سیوا اپلبدھ کرانے والے نائی، دھوبی ، مچوارے، سواستھکرمی جیسے کیی ہنرمند سماج ہیں ،

مشین – موٹر – بجلی – پانی عادی کے مستری ہیں ، کلاکار ہیں ، پٹری - ٹھیلے – گمٹی پر چوٹی پونجی کے پربندھن کی مہارت رکھنے والے دکاندار ہیں ، ترہ ترہ کے کاموں میں لگے مزدور ہیں اور ان سبکے گھروں کی عورتیں ہیں . یہ سب لوگ لوک ویدیا کے گیانی ہیں اور لوکودیا – سماج کے روپ میں پہچانے جاتے ہیں. پورا لوک ودیا سماج ( دیش کی آبادی کا ۸۰ فیصد) بازار میں ٹھوکرہے کھاتا رہتا ہے اور ٹھگا جاتا رہتا ہے.

.. دیش کے نیتا اور پڑے - لکھے سماج کے لوگ یہ کہتے ہیں کہ سبھی لوگ کالز کی ویدیا حاصل کریں اور نوکریاں پایین، کسنے روکا ہے ؟ لیکن آزادی کے ٦٥ سال باد بھی سرکاریں کیول سبکی سیکشا کے سپنے ہی دکھاتی رہی ہے اور سبکی نوکری کا تو سپنا بھی نہیں بنا پایے ہے . آج بہومت جنتا کو پونجی کے پرتیشٹھانوں ، وسو ویدیالیوں اور راجہ کی ویوستھاؤں نے اگیانی گھوشیت کر رکھا ہے . اسکا جواب اسی میں ہے کہ سماج آگے بڈکر یہ داوا پیش کریں کہ لوک ودیا کسی گیاں سے کم نہیں ہے اور اسے وسو ودیالیہ کے گیاں کے برابر کا درجہ ملنا چاہیے .

.. سبسے بڑی بعد کسمتی یہ ہے کہ اس دیش کے نیتا ، پرشاشک، اور پڑے لکھے لوگ لوک ودیا کو گیاں ہی نہیں مانتے . وے کسان ، کاریگر ، یا آدیواسی اور عام عورتوں کے کام کو محض شرم کے کام مانتےہیں اور کہتے ہیں کہ انکے پاس تو صرف ھنر ہے اور کام کرتے رہنے سے ہی یہ کوشل ہو جاتے ہیں . اس بات کو پڑے- لکھے لوگ سرے سے ہی خارج کرتے ہیں کہ ان سبھی کے کاریوں میں سددھانت ، سمج ، اور ترق ہیں ، جنکے چلتے انکے کاریہ گیاں کے کاریہ بنتے ہیں . ' گیاں' تو صرف پڑے – لکھوں کا ہی ہوتا ہے ایسا وے مانتے ہیں . ایسے میں لوک ودیا کے لیے ' گیاں' کا داوا کرنا ضروری ہے ، اسکے بنا کسان ، کاریگر ، یا آدیواسی خود کے لیے سماج میں برابری کا داوا نہیں رکھ پاینگے .

.. ایسے میں لوک ویدیا سماج کے سامنے کیا راستہ ہے ؟ ہمارے وچار سے لوک ویدیا سماج

کو اپنی بدحالی روکنے کے لیے اپنی گیاں کا داوا پیش کرنا چاہیے. اسکے لیے پہلی شرط یہ ہے کہ لوک ویدیا کے لوگ خود کو گیانی مانیں اور اپنے گیاں کے لیے سرکاری نوکر کے برابر ماں ، ویتن اور وسیلہ کا داوا پیش کریں . یہ نہ صرف اس سماج کو لسکا آتمبل لوٹاےگا بلکی اس دیش کو ترککی کی راہ پر لا کھڈا کریگا .

ہر طرح کے علم کی دیش اور سماج کو ضرورت ہے اور ہرترہ کے علم کو واجب دام ملنا چاہیے. کسان، کاریگر، آدیواسی، عورتیں، مزدور، چھوٹے، چھوٹے دکاندار، اور نوجوانو کو جو کام آتا ہے اسی کی بل پر انھ پکی اور نییمیت آمدنی ملنی چاہیے.

کویی آدمی مجدور نہیں ہوتا، بلکہ کسی نہ کسی علم میں ماہر ہوتا ہے. اسےکویی نہ کویی کام کرنا آتا ہے.

**మీకు తెలుసా!**

భారతదేశంలో విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఒకరికి సుమారు 20,000 రూ. ప్రభుత్వం ఖర్చుచేస్తుందనీ, అదే అమెరికాలో రూ. 4.81 లక్షలు, ఇంగ్లాండ్‌లో 4.25 లక్షలు, జపాన్‌లో 2.41 లక్షలు ప్రభుత్వాలు సాలీనా ఖర్చుచేస్తున్నాయని తెలుసా!

- తటవర్తి నారాయణరావు

వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో అందరికి ఉపయోగపడేది జ్ఞానం.

జ్ఞానం సమాజంలోనుంచే ఉద్భవిస్తుంది.

ఈ పత్రికలోని వ్యాసాలు యథాతథంగా పునఃప్రచురణ హక్కులు అందరివి.

మా సంస్థ గురించి మరియు పాత పత్రికల గురించి చూడవల్సిన
వెబ్ పేజీ : Loka Vidya blogspot vidyaashram
**http : // www.vidyaashram.org/lokavidya_prapancham.html.**
**http : // vidyaashram.org/papers/LJA-Announcement_Telugu.pdf**

**BOOK - POST PRINTED MATTER**
**1 SEPTEMBER - 2014**

**To**

వ్యాసాలు, ఉద్యమ వార్తలు పంపించవలసిన చిరునామా :
**Loka Vidya Prapancham**
**D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters,**
**Saroornagar (M), R.R. Dist. Telangana- 500 060 Ph : 040-24152155**
**e-mail : tnrkoundinyasa@yahoo.com**

**Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. - 60**
**Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. Telangana-500 060.**